క్లుప్తంగా

రైతులకు సూచనలు



పంటల సాగులో సస్యరక్షణ చర్యలపై రైతులకు సూచనలిస్తున్న ఏవో శ్రీనివాసరావు

చింతపల్లి: మండలంలోని తమ్మెంగుల పంచాయతీ సుద్దగురువు గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు పర్యటించారు. గ్రామంలో పండిస్తున్న మొక్కజొన్న, వేరుశనగ, రాగి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడి సాధించవచ్చన్నారు. పంటల యాజమాన్యం, తెగుళ్ల నివారణకు నూడోమోనోస్ వంటి జీవనాశకాలను పంటపై పిచికారీ చేయడం, గత్తంలో కలిపి నేలలో వేయాలని సూచించారు. నూడోమోనోస్, టీవిరిడీ తదితర జీవనాశకాలను వ్యవసాయ శాఖ ద్వారా 50 శాతం రాయితీపై అందిస్తున్నట్టు తెలిపారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన



రాజవొమ్మంగిలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీషదేవి

రాజవొమ్మంగి: మండలంలోని పలు రహదారులకు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గురువారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. మండలంలోని చిన్నయ్యపాలెం నుంచి సింగంపల్లి వరకు మంజూరైన బీటీ రోడ్డు అలాగే మండలంలోని పలు సీసీ రోడ్లకు ఆమె కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. ఆయన పనుల విలువ రూ. 1.20 కోట్లు అని అధికారులు తెలిపారు.

ఆదివాసీ సమస్యలపై ఐక్యంగా పోరాడాలి



సమావేశంలో పాల్గొన్న ఆదివాసీ సంఘం నాయకులు

గంగవరం : ఆదివాసీల హక్కులు, చట్టాలు అమలుకై ఆదివాసీలంతా ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ సంఘాల నాయకులు వెదుళ్ళ లచ్చిరెడ్డి , కుంజం వెంకటేశ్వర్లుదొర, వీకా బుల్లికొండలు పిలుపునిచ్చారు. ఆదివాసీ సంఘాల నాయకులు గురువారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఆదివాసీల ఐక్యత, హక్కులు, చట్టాలు, సమస్యలపై చర్చించారు. ఏజెన్సీలో అర్హులైన గిరిజనులకు అందాల్సిన హక్కులు, అవకాశాలను నకిలీ గిరిజనులు కారణంగా పొందలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆముదాలబంద ఎంపీటీసీ సభ్యుడు పండా ఆదినారాయణ, మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, సర్పంచ్‌లు కె.లక్ష్మి, కె.అక్కమ్మ, వెంకటరెడ్డి, ప్రతాప్, వరలక్ష్మి, సిద్దూ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి



కాంతం(ఫైల్)

రాజవొమ్మంగి: మండలంలోని వంచంగి పంచాయతీ సర్పంచ్ కూండ్రు కాంతం (55) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఇంటి వద్దనే గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స అందించేలోగా మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆమె వైఎస్సార్‌సీపీ మద్దతుతో సర్పంచ్‌గా ఎన్నికై మంచి ప్రజాప్రతినిధిగా మన్ననలు పొందారు.

సంత ఆశీలు సక్రమంగా వినియోగించాలి

పెదబయలు: పెదబయలు వారపు సంత ఆశీలను సక్రమంగా వినియోగించాలని, సంత అభివృద్ధికి వెచ్చించాలని మండల గిరిజన సంఘం నాయకులు సన్నిబాబు డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఆశీలు వేలం పాడిన వ్యక్తి కాకుండా ప్రైవేట్ వ్యక్తుల ద్వారా ఆశీలు వసూళ్లు చేస్తున్నట్టు ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శి కాశీబాబు వివరణ ఇస్తూ వేలం పాడిన వ్యక్తి చేయలేనని తప్పుకున్నారని, దీనిపై ఆయనకు రూ.10 వేల జరిమానా విధించినట్టు తెలిపారు. ఈవోపీఆర్డీ ఆదేశాల మేరకు సంత ఆశీలు వసూలు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా చేయించామని, ఈ నెల 17న బహిరంగ వేలంపాట నిర్వహిస్తామని తెలిపారు.



మోతుగూడెంలో జెండా ఆవిష్కరిస్తున్న ఏపీ జెన్‌కో అధికారులు



పద్మాపురంలో మహిళల కోలాట ప్రదర్శన



అరకులోయలో గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల–2లో విద్యార్థుల విన్యాసాలు



గూడెంకొత్తవీధిలో వేడుకలో సీఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ అప్పలసూరి, విద్యార్థులు



ఆశ్రమ పాఠశాలలో జెండాను ఎగురవేస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత



కొత్తభల్లుగుడ వేడుకలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



కొయ్యూరులో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, ఎంపీపీ, ఎంఈవో తదితరులు



అనంతగిరిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి



ఇందుకూరుపేటలోని వేడుకలో అధికారులు

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- వాడవాడలా జాతీయ జెండా ఆవిష్కరణ

త్రివర్ణ పతాక రెపరెపలు



చింతపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న అటవీశాఖాధికారులు



జి.మాడుగులలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారి అప్పలనాయుడు



పద్మాపురంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్యదర్శి రాంబాబు తదితరులు



గంగవరంలో జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు



ముంచంగిపుట్టులో జాతీయ జెండాతో సందడి చేస్తున్న చిన్నారి



జర్జులలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



పెదబయలులో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు,ఉపాధ్యాయులు



డుంబ్రిగుడలో జాతీయ జెండాకు వందనం సమర్పిస్తున్న తహసీల్దార్ త్రినాథరావునాయుడు



రాజవొమ్మంగిలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి తదితరులు

అరకులోయటౌన్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ,గ్రామ సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు,మండల పరిషత్ కార్యాలయాలు, పోలీసుస్టేషన్‌లలో అధికారులు జాతీయ జెండా ఎగురువేశారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్‌లను సత్కరించారు. ఉత్తమ సేవలందించిన వారిని సన్మానించి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వాతంత్ర పోరాటంలో మహనీయులు చేసిన త్యాగాలను వివరించారు. స్వాతంత్య్ర దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎంలు, ప్రముఖులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితంగా భారతావనికి స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు.స్వాతంత్య్ర సమరయోధులు త్యాగాలు మరువలేనివన్నారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని, వారి ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. అరకులోయలలో జరిగిన వేడుకలో డిప్యూటీ తహసీల్దార్ కూడ మత్స్యరాజు, కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ బి. భరత్‌కుమార్‌నాయక్, డాక్టర్ సీహెచ్.రామకృష్ణ, ఈవోలు రాంబాబు, రాజ్‌కుమార్, తపాలా శాఖ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, ఏఈఈ అప్పలనాయుడు, సర్పంచ్ పెట్టెలి సుస్మిత, గిరిజన మ్యూజియం ఇన్‌చార్జిలు మణికుమార్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ ఉషారాణి, సీఐ రుద్రశేఖర్, ఎస్‌ఐ సంతోష్, పశుసంవర్ధక వైద్యాధికారి సీన్నయ్య, డీటీ మత్యరాజు, హెచ్‌ఎం పద్మ, డిప్యూటీ వార్డెన్ మోహిని, వైఎస్సార్‌సీపీ మహిళ విభాగ జిల్లా అధికార ప్రతినిధి(స్థానిక సర్పంచ్) కోర్రా రాధిక, ఉపాధ్యాయులు లక్ష్మి, రవికుమార్, వైస్ సర్పంచ్ ఏల్లేష్, నాయకులు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి(అరకులోయ రూరల్): మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ శెట్టి నీలవేణి, ఎస్‌ఐ రాము, డీటీ మాణిక్యం, హెచ్‌ఎం మంగమ్మ, హస్టల్ వెల్ఫేర్ అధికారి రాజ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలో జరిగిన వేడుకలో ఏవో సూర్యనారాయణమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పద్మారావు , సిఆర్‌పీఎఫ్ డిఎస్‌సి రంజిత్‌కుమార్, ఎస్‌ఐ రవీంద్ర, ఎంఈవో కృష్ణమూర్తి, నేతలు సన్యాసిరావు, మత్స్యలింగం. మూర్తి, రామ్మూర్తి, తిరుపతి పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ కూడా రాజుబాబు, సర్పంచ్ పాంగి బేసు, ఎంపీడీవో వెంకటరావు, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సీడీపీవో బాల చంద్రమణి దేవి తదితరులు పాల్గొన్నారు.స్వాతంత్య్ర సమరయోధుడు మత్రికామయ్య సమాధి వద్ద నివాళిలర్పించారు.

పెదబయలు: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ జి.రంగారావు, ఎంపీడీవో వి.విగ్గిన్స్, ప్రజాప్రతినిధులు, అధికారులు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

డుంబ్రిగుడ: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ త్రినాథరావునాయుడు, జయ ఉమ, వైద్యాధికారి రాంబాబు, ఎస్‌ఐ సంతోష్‌కుమార్, సర్పంచ్‌లు వెంకటరావు, గుమ్మ నాగేశ్వరరావు, శారద, రామ్మూర్తి, సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు గీతా, పీఆర్‌టీయూ నాయకులు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: మండలంలోని జరిగిన వేడుకలో ఎంపిపి సోనారి రత్నాలమ్మ, పాడేరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత,ఆర్టీసీ డిఎం శ్రీనివాసరావు, జిల్లా పౌర సమాచార శాఖ అధికారి గోవిందరాజు, డల్లాపల్లిలో ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో లోహిత్ జయసాగర్, సీఐ రమేష్, సీఆర్‌పీఎఫ్ 198బిఎన్ కార్యాలయ ఆవరణలో ఎస్‌ఐ శ్రీనివాస్, పాడేరు రెంజ్ అధికారి ఆర్.అప్పలనాయుడు, ప్రిన్సిపాళ్లు పారయ్య, వేణుగోపాల్, జీసీసీఎంఎస్ బీఎం కొండన్న, హెచ్‌ఎంలు నాగరాజు, బాలరాజు, ప్రదీప్, రాంబాబు, అప్పలకొండ, ప్రత్యేకాధికారులు సువర్ణకుమారి, పి.సుభద్రమ్మ, వైద్యాధికారులు డాక్టర్ రవిచంద్రశేఖర్, డాక్టర్ శశికాంత్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ ప్రసాద్, సీఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ అప్పలసూరి, ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీడీవో లాలం సీతయ్య, ఎంపీపీ బడుగు రమేష్, ఎంఈవో ఎల్.రాంబాబు, ఈవోఆర్‌పీడీ ప్రసాద్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, సీఐ వెంకటరమణ, ఏపీఎం గాంధీ,, ఎస్‌వో పరిమళ, హెచ్‌ఎంలు గోపాల్, బక్తవత్సలమూర్తి, డి.బాలమురళీకృష్ణ, రాంబాబు, ప్రభుదాస్, సత్యనారాయణ, మృదుబాషిణి, గీతాంజలి, దేవేశ్వరరావు, సంధ్య ప్రిన్సిపాళ్ల మోహన్, సూరిబాబు, కృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలో జరిగిన వేడుకలో డీఎఫ్‌ఓ సూర్యనారాయణ పడాల్, చింతపల్లి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, ఎంపీడీవో వీరాసాయిబాబు, సీఐ రమేష్, తహసీల్దార్, రామకృష్ణ, ఉద్యానవన శాస్త్రవేత విజయభారతి, ఎంఈవో ప్రసాద్, సీడీపీవో రమణి, ఏవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీపీ అనూషదేవి, సర్పంచ్ పుష్పలత పాల్గొన్నారు.

రంపచోడవరం: ఇందుకూరుపేట లో దేవిపట్నం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కుంజం మురళి, జడ్పీటీసీ సిరసం సత్యవేణి, సర్పంచ్ క్రిష్ణబాబు తదితరులు పాల్గొన్నారు

రాజవొమ్మంగి: మండలంలో జరిగిన వేడుకలో రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరిషదేవి, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ సత్యనారాయణ, సీఐ సన్యాసినాయుడు, ఎస్‌ఐ వెంకయ్య, రఘునాథరావు, సర్పంచ్ రమణి, హెచ్‌ఎం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలో జరిగిన వేడుకలో తహసీల్దార్ వీరభద్రరావు, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, ఎస్‌ఐ బి.రామకృష్ణ, సర్పంచ్ కె.అక్కమ్మ, ప్రిన్సిపాల్ కె.కృష్ణ, హెచ్‌ఎంలు రామకృష్ణ, సత్యనారాయణ, బాలరాజు, నాగేశ్వరరావు, మొల్లేరు పీఏసీఎస్ సొసైటీ సీఈవో బి.జయరాజు, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ గంగాదేవి, సొసైటీ మాజీ డైరెక్టర్ సిద్దార్ధ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, ఎంఆర్‌ఐ జిలానీ, ఎంఈవో–2 మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలో జరిగిన వేడుకలో డాక్టర్లు ప్రత్యూష్, దేవినాగ్, శ్రీదేవి, గౌతమి,, నేను సైతం స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నాగార్జున , వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సర్పంచ్‌లు ఆదినారాయణ, శివకనకరాజు, ఎంపీటీసీ సభ్యుడు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, సర్పంచ్ మల్లంపల్లి హేమంత్, సీనియర్ అసిస్టెంట్ జల్లి సత్యనారాయణ, ఎస్‌ఐ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ రామచంద్ర మూర్తి, , ఎంపీడీవో లక్ష్మిరెడ్డి, వైస్ ఎంపీపీలు కొమరం పెంటయ్య, బండారు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలో జరిగిన వేడుకలో ఎస్‌ఐ ఎం.సంతోష్‌కుమార్, ఎంపీడీవో కె.బాపన్నదొర, ఎంపీపీ కడబాల ఆనందరావు, ఇన్‌చార్జి తహసీల్దార్ కె.సుధాకరరావు, ఎంఈవో కె.తాతబ్బాయిదొర, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, ఎస్‌బీఐ బీఎం వీరకుమార్, ఏవో ఉషారాణి , వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, ముర్ల జోగిరెడ్డి , ఏపీఎం సుధాకర్, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ళ సుబ్బలక్ష్మి, ఏపీవో సాయిబాబు, పంచాయతీ కార్యదర్శి మధుసూధనరాజు, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, పాస్టర్లు గాబ్రియేల్, కుటుంబరావు, ఈవోపీఆర్డీ శివకుమార్, నాయకులు భారతిబాబు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలో జరిగిన వేడుకలో ఎంపీపీ సార్ల లలిత కుమారి, సీఐ రుద్రరాజుభీమరాజు, ఎస్‌ఐ రాము, సర్పంచ్‌లు చిన్న లచ్చిరెడ్డి, కొండా జాకబ్, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సత్తి సత్యనారాయణ, ఉప సర్పంచ్ వీరబాబు, మాజీ ఎంపీటీసీ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ), నాయకులు చంటీ, బాలుదొర, కన్నప్ప దొర తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలో జరిగిన వేడుకలో జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యుడు ఒక్కో విద్యార్థికి వెయ్యి రూపాయల నగదును అందజేశారు.

మోతుగూడెం: మోతుగూడెం, డొంకరాయి లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ జెన్ కో సీఈ కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు స్వాతంత్ర్యదినోత్సవ ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, జెన్‌కో కార్మిక సంఘ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, కార్మికులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



గంగవరంలోని జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు తదితరులు



గౌరిదేవిపేట పీహెచ్‌సీ వద్ద వేడుకలో పాల్గొన్న వైస్ ఎంపీపీ తదితరులు



కూనవరంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు



వై.రామవరంలో జాతీయ జెండాను ఎగురవేసిన ఎంపీపీ ఆనందరావు, అధికారులు



మారేడుమిల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు,ప్రజాప్రతినిధులు, నాయకులు

నిత్యావసర సరకుల పంపిణీ



వరద బాధితులకు నిత్యావసర కిట్లు అందజేస్తున్న దృశ్యం

కూనవరం: ఇటీవల సంభవించిన గోదావరి వరదలకు శబరి కొత్తగూడెం పూర్తిగా ముంపునకు గురైంది. దీనిపై హైదరాబాద్‌లో ఉంటున్న కొమ్మాని పవన్ కృష్ణసాయి ఆ గ్రామంలో ఉంటున్న తన తల్లిదండ్రుల ద్వారా విషయం తెలుసుకొని స్పందించారు. గ్రామంలో కొందరికైనా తన వంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చారు. తాను పనిచేస్తున్న సంస్థ మేనేజర్ అజీష్‌కు విషయం తెలియజేశారు. ఆయన సహకారంతో 50 గిరిజన కుటుంబాలకు సాయం అందించారు. ఒక్కో కుటుంబానికి రూ.700 విలువ చేసే బియ్యం, కూరగాయలు, గుడ్లు తదితర నిత్యావసర కిట్లు పంపిణీ చేయమని వారి తల్లిదండ్రులు కొమ్మని వీర్రాజు, సునీతలకు అందజేయగా గురువారం వాటిని వరద బాధితులకు వారు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భరతమూర్తి, కొమ్మాని మాధురి, కొమ్మాని సుధ, మెడమెట్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ పాఠశాల కోసం డిమాండ్



మాట్లాడుతున్న ఎంపీపీ రమేష్

కొయ్యూరు: రేవళ్లలో తాత్కాలికంగా పాఠశాలను ఏర్పాటు చేసి విద్యాశాఖాధికారులు చేతులు దులుపుకోవడం కాదని, రేవళ్ల పేరిట యు డైస్ కోడ్‌తో రెగ్యులర్ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీపీ బడుగు రమేష్ డిమాండ్ చేశారు. రెగ్యులర్ పాఠశాల ఏర్పాటుపై త్వరలో రేవళ్ల గ్రామస్తులతో మాట్లాడి రిలే దీక్షలను చేపడతామని స్పష్టం చేశారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ మూసివేసిన పాఠశాలను రేవళ్లకు ఏర్పాటుయోచన సరికాదన్నారు. ప్రభుత్వం నేరుగా రేవళ్లకు పాఠశాల మంజూరు చేయాలని కోరారు. సుమిత్ కుమార్ కలెక్టర్‌గా ఉన్న సమయంలో పాఠశాల మంజూరుకు అవసరమైన ప్రక్రియ చేపట్టారని గుర్తు చేశారు. రేవళ్ల పెద్ద గ్రామం కావడంతో అక్కడ ప్రాథమిక విద్యను చదివే విద్యార్థులు 60 మందికి పైగా ఉన్నారని, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఉంచుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్మశానవాటికకు రక్షణ గోడ నిర్మించాలి



శ్మశానవాటికను పరిశీలిస్తున్న నాయకులు

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని శ్మశానవాటికకు రక్షణ గోడ నిర్మించాలని గిరిజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. సంఘం నాయకులు, పలువురు స్థానికులతో కలిసి ఆయన శ్మశానవాటికను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి ఆనుకుని ఉన్న శ్మశానవాటిక స్థలాలు ఆక్రమణల పాలవుతున్నాయన్నారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతులిచ్చిన సమస్య సరిష్కరం కాలేదన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరైనట్టు ప్రకటించినప్పటికీ నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రహరీ నిర్మాణ పనులు చేయించాలన్నారు. నాయకులు మగ్గన్న, జగన్నాథం, సహదేవ్, ఆనంద్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

నాడు ఎరువులు ఫుల్.. నేడు నిల్

రాజవొమ్మంగి: మండలంలోని రైతు సేవా కేంద్రాలకు (ఆర్బీకేలకు) శుక్రవారం నాటికి కూడా ఎరువులు సరఫరా కాలేదు. ఎరువులు నిల్వ చేసేందుకు గోడౌన్లు లేకపోవడంతో రాజవొమ్మంగి, జడ్డంగి రైతు సేవా కేంద్రాలకు ఎరువుల ఇండెంట్ పెట్టలేదని స్థానిక వ్యవసాయాధికారి రమేష్‌నాయుడు చెప్పారు. కాగా మండలంలోని వాతంగి కేంద్రంలో యూరియా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 100 టన్నుల యూరియా, డీఏపీ, పొటాష్ ఎరువులు సిద్ధంగా ఉండేవని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం వరి నాట్లు దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఇకనైనా అధికారులు స్పందించి ఎరువులను ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.